Sakshi DT 10/09/14

# 'కాస్ట్ మేనేజ్‌మెంట్ వీక్' ప్రారంభం




**సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు**

సాక్షి, సిటీబ్యూరో: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీ కార్యాలయంలో 'కార్పొరేట్ కాస్ట్ మేనేజ్‌మెంట్ వీక్'ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈనెల 13 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా బిజినెస్ సస్టైనబిలిటీ అండ్ కాస్ట్ మేనేజ్‌మెంట్ అన్న అంశంపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఎ.ఎస్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాస్ట్ అకౌంటెన్సీ ద్వారా విలువ ఆధారిత, విలువ ఉత్పన్నమైన సేవలను పొందవచ్చని తెలిపారు. పరిశ్రమలకు కాస్ట్ మేనేజ్‌మెంట్ అత్యావశ్యకమన్నారు. ఈ సదస్సులో టోటల్ కాస్ట్‌మేనేజ్‌మెంట్, టీసీఎం త్రూ కాస్ట్ ఆడిట్, యాక్టివిటీ బేస్డ్ కాస్టింగ్ ఫర్ సర్వీస్ ఇండస్ట్రీ, వాల్యూ యాడెడ్ టు వాల్యూ క్రియేషన్ వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించారు. సుమారు 100 మంది పారిశ్రామికవేత్తలు, సీఎంఏ ప్రతినిధులు రాధాకృష్ణ, శ్రేష్టి, పీవీఎస్ జగన్ మోహన్‌రావు, సీహెచ్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.